# నా 'పుట్టిన రోజు'

ఎన్నాళ్లగా ఎదురు చూసిన ఆ రోజు
ప్రతి సారి తన పై పెంచింది మోజు

పొద్దున్నే నిదుర లేపింది నన్ను పసిపాపలా
పగలంతా చూసుకుంది నన్ను తన తోడులా
అందరూ ఆశీర్వదించేట్టు చేసింది వందేళ్లలా
అంబరం తాకే సంబరాలు చేయించింది నాతో అలా
ఆటలు పాటలతో అలసి రాత్రి నిదురించింది నాతో

అర్ధరాత్రిలో మాయమయ్యింది తను
పొద్దున్న లేచి చూస్తే, ఓ కాగితం ముక్క పై
రాసింది తను 'వెళ్లి మరో వసంతం వస్తానని'
బహుశా, మరొకరికి శుభాకాంక్షలు చెప్పటానికేమో

మీ మహర్షి (కలం పేరు)
ప్రకాశ మూర్తి గుడిపాల, చిత్తూరు